
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 12 మార్చి 2024



కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాటం రవి

రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా సీనియర్ నాయకుడు కాటం రవి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకం ఉత్తర్వులు అందుకున్నారు. 40 ఏళ్లుగా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, రాజమండ్రి నగర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా, ఎస్సి సెల్ నగర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటం రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్, సీడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మీడియా సెల్ చైర్మన్ ఎన్. తులసిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, సీనియర్ నాయకుడు జంగా గౌతమ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

కోచింగ్ సెంటర్ల దోపిడీ

ఇష్టానుసారంగా ఇఏపిసెట్ శిక్షణ సంస్థలు

తల్లిదండ్రుల నుంచి భారీగా డబ్బుల వసూలు

అనుమతి లేకుండానే ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఇఏపిసెట్‌లో మంచి ర్యాంకు తప్పని సరి. పిల్లలకు బంగారు భవిష్యత్తు కోసం వారిని ఇంజినీర్, అగ్రికల్చర్ ఆఫీసర్, ఫార్మసీ సైంటిస్ట్‌లుగా చూడాలనుకోవడం ప్రతి సామాన్య తల్లిదండ్రుల కల. దీని కోసం వారు తలను తాకట్టుపెట్టి మరీ కోచింగ్‌లు ఇప్పిస్తుంటారు. దీన్నే కొంతమంది కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలతో అడ్డగోలుగా దోచుకుంటున్నారు.



ఇఏపిసెట్‌లో మెరుగైన ర్యాంకు సాధించి, మంచి కాలేజీలో సీటు పొందాలనే తపనతో విద్యార్థులు కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తి అయిన తరువాత ఇఏపిసెట్‌కు సుమారు 50 రోజుల సమయం ఉంటుంది. ఈ సమయంలో 'షార్ట్‌టర్మ్' పేర కోచింగ్ సెంటర్లు విద్యార్థులకు వలవేస్తున్నాయి. 'సమయం లేదు.. త్వరపడండి.. డబ్బులు కట్టండి.. ర్యాంకు కొట్టండి..' అంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను ఊరిస్తున్నాయి. ప్రముఖులకు శిక్షణ ఇచ్చిన ఫ్యాకల్టీ తమ కోచింగ్ సెంటర్లలో అందుబాటులో ఉన్నారని, తమవద్దే చేర్పాలంటూ ప్రకటనలు గుప్పిస్తున్నాయి.

పదుల సంఖ్యలో కేంద్రాలు..

జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. ఒక్క రాజమహేంద్రవరం నగరంలోనే 40 వరకు శిక్షణ సంస్థలు ఉన్నాయి. వీటిపై అధికారుల ఆజమాయిషీ లేకపోవడతో ఒక్కో కోచింగ్ సెంటర్‌లో ఒక్కో తరహా ప్యాకేజీని అమలు చేస్తున్నారు. షార్ట్ టర్మ్ పేర రూ.6వేల నుంచి రూ.20వేల వరకూ ఫీజలు వసూలు చేస్తున్నారు. హాస్టల్ వసతికి మరింత అదనం. హాస్టలర్స్‌కు రోజుకు రూ.150 నుంచి రూ.250 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. మరికొన్ని సెంటర్ల నిర్వాహకులు కోచింగ్, హాస్టల్‌కు కలిపి ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నారు. ఇంకొన్ని సెంటర్లు మరో అడుగు ముందుకేసి ఆఫర్లను సైతం అందిస్తున్నాయి. ఈ క్రమంలో ఏ సెంటర్‌లో నాణ్యమైన కోచింగ్ అందుతుందో తెలియక విద్యార్థులు తికమక పడుతున్నారు.

ప్రతిభ ఉన్న విద్యార్థులకు వల

కార్పొరేట్, ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల వివరాలను సంబంధిత కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ముందుగానే సేకరించాయి. అలాంటి విద్యార్థులకు సెంటర్లు వల వేస్తున్నాయి. సబ్జెక్టులో పట్టుసాధించి, ఇంటర్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులైతే ఇఏపి సెట్‌లో మెరుగైన ర్యాంకులు సాధించే అవకాశం ఉంటుంది. ఇలాంటి విద్యార్థులను కోచింగ్ సెంటర్‌లో చేర్చుకుంటే.. వారి ప్రతిభను తమ ఖాతాలో వేసుకోవచ్చనే ఎత్తులు వేస్తున్నాయి. కొన్ని కోచింగ్ సెంటర్లవారు ఇంటర్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారు. ఆయా కాలేజీల విద్యార్థులు నేరుగా తమ కోచింగ్ సెంటర్‌కు వచ్చేలా ఒప్పందం చేసుకుంటున్నాయి. లేదా వారి ఫోన్‌నెంబర్ల ఆధారంగా చిరునామాలను సేకరించి పిఆర్‌ఒల ద్వారా సెంటర్లలో చేరేలా ఒత్తిడి తెస్తున్నారు.

మొత్తం ఫీజు చెల్లిస్తేనే తరగతి గదిలోకి..

కోచింగ్ సెంటర్లలో చేరే విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు పిండుతున్నారు. దరఖాస్తు పూరించిన వెంటనే అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సిందే. మొత్తం ఫీజు చెల్లిస్తేనే తరగతి గదిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇస్తామని తేగేసి చెబుతున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి అడ్మిషన్, కోచింగ్ పేరిట రూ.20 వేలపైగా పిండుతున్నారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తే రూ.1000 రాయితీ ఇస్తామని ఊరిస్తున్నారు. నగరంలో 40 కోచింగ్ సెంటర్లు ఉంటే వీటిలో సగానికిపైగా సెంటర్లకు ఎలాంటి అనుమతులు లేవు.

చర్యలు తీసుకోవాలి...

ప్రవేశ పరీక్షలకు శిక్షణ పేరుతో జిల్లా వ్యాప్తంగా అనేక కోచింగ్ సెంటర్లు వెలిశాయి. మూడు నుంచి ఆరు వారాలపాటు శిక్షణ ఇచ్చేందుకు కాలేజీ ఫీజులకంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలతో విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. తల్లిదండ్రుల జేబులను గుల్లచేస్తున్నారు. అనేక సెంటర్‌లకు ప్రభుత్వ అనుమతుల్లేవు. అయినా ఏళ్ల తరబడి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు న్యాయం చేయాలి. అధికారులు స్పందించకపోతే ఆందోళన చేస్తాం.

- ఎన్.రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ

గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రూప్-1 పరీక్షలపై అధికారులకు ఆమె దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ17న జరిగే గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షల నిర్వహణకి జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కోసం 8,258 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆయా కేంద్రాల్లో హాజరయ్యే అభ్యర్థులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. తనిఖీల్లో భాగంగా మహిళలకు ప్రత్యేక క్లోజ్డ్ గది ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పేపర్-1 పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ, పేపర్ -2 మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ జరుగుతుందన్నారు. రెండు రోజుల్లో ఈ పరీక్షకు సంబంధించి కాలేజి, స్కూల్స్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు, సివిల్ సప్లయిస్ డిఎం రాధిక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భాను ప్రకాష్, పి.సువర్ణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి పద్మరాజు తదితరులు

16న కుసుమ ధర్మన్న జయంతి

ప్రజాశక్తి - రాజానగరం

ఈ నెల 16న నన్నయ విశ్వవిద్యాలయం, హైదరాబాదు కుసుమ ధర్మన్న కళాపీఠం ఆధ్వర్యంలో మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతిని నిర్వహిస్తున్నామని విసి కె.పద్మరాజు తెలిపారు. ఈ మేరకు ముద్రించిన కరపత్రాలను ఆయన సోమవారం ఆవిష్కరించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఈ కారక్రమం జరుగుతుందన్నారు. తెలుగు జాతీయ సదస్సు, కవి సమ్మేళనం, కుసుమ ధర్మన్న సాహితీ పురస్కారాల ప్రదానం ఉంటాయన్నారు. జాతీయ సదస్సులో భాగంగా 30 మంది అధ్యాపకులు, పరిశోధకులు పత్రాలను సమర్పిస్తారన్నారు. 'కుసుమ ధర్మన్న సాహితీ ప్రస్థానం -సామాజిక సేవ' అనే అంశంపై 53 మంది కవులు కవితా గానం చేస్తారన్నారు. ఈ సభలో కుసుమ ధర్మన్న కళాపీఠం సాహితీసేవ పురస్కారాలు అందిస్తారన్నారు. ఈ సదస్సుకు అతిథులుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యకురాలు డాక్టర్ రాధకుసుమ, మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, విఎస్ఎం కళాశాల తెలుగు శాఖాధిపతి డా.ర్యాలి శ్రీనివాసు, కందుకూరి వీరేశలింగం కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ పివిబి.సంజీవరావు హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా తెలుగుశాఖ సహాయాచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, తెలుగుశాఖ కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ తలారి వాసు, డాక్టర్ డి.లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలు చేసేవారికే మద్దతు

ప్రజాశక్తి - తాళ్లపూడి

సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను అమలు చేసే పార్టీలకే ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు ఉంటుందని గోపాలపురం తాలూకా జెఎసి చైర్మన్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదంతో ముద్రించిన గోడ పత్రిక, స్టిక్కర్లను తాళ్లపూడి మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పెన్షన్ లేని ఉద్యోగుల బతుకు దుర్భరమన్నారు. ఒపిఎస్‌ను కొనసాగిస్తేనే ఉద్యోగ కుటుంబాలకు మనగడ ఉంటుందన్నారు. సిపిఎస్ ఉద్యోగులు రాష్ట్రంలో 2.50 లక్షల మంది వున్నారన్నారు. ఆర్‌టిసి, రెగ్యులేషన్ చేసే ఉద్యోగులు సుమారు మరో 60 వేల మంది వరకూ కలిసే అవకాశం ఉందన్నారు. దేశంలోఒని ఆరు రాష్ట్రాల్లో ఒపిఎస్ అమలు చేస్తున్నారన్నారు. అక్కడ లేని ఇబ్బందులు మన రాష్ట్రంలో ఎందుకు ఉంటాయో అర్థం కావట్లేదన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల జెఎసి సభ్యులు గెడ్డం గణేష్, తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎంసిసిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - చాగల్లు

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)పై ఎన్నికల సిబ్బందికి అవగాన తప్పనిసరి అని ఎంపిడిఒ ఎన్.బుజ్జి, తహాశీల్దార్ ఎం.సావిత్రి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంసిసిపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అధికారులు సచివాలయ సిబ్బంది, బిఎల్‌ఒలు తదితరులు హాజర య్యారు. ఎలక్షన్ నిమిత్తము చేయాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ తలారి

మహిళల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. చాగల్లులో సోమవారం నాలుగో విడత చేయూత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకు చేయూత పథకం ద్వారా రూ.19,189.60 కోట్లు అందించిందన్నారు. డిబిటి, నాన్‌డిబిటి ద్వారాం అక్కచెల్లెమ్మలకు అక్షరాలా రూ.2,77,870 కోట్ల లబ్ధిని చేకూర్చిందన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపేట వేసిన ప్రభుత్వానికి మద్దతు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాజమండ్రి పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ(జిజియు)లో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైతన్య సంస్థల చైర్మన్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కెవివి.సత్యనారాయణరాజు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిజియు ప్రో ఛాన్సలర్లు కె.శశికిరణ్‌వర్మ, కె.రవికిరణ్‌వర్మ, గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య రాజు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇక్కడ దీనిని ఏర్పాటు చేశామన్నారు. జిజియు ఉద్యోగులు, విద్యార్థులతో పాటు ఇతరులు కూడా ఈ ఆసుపత్రి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలాపురంలోని కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్‌వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశంగా ఈ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. ఈ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చామన్నారు. రోగులు తమ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను టెలిమెడిసిన్ ద్వారా పొందవచ్చని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రవికిరణ్ వర్మ ప్రకటించారు. జిజియు ప్రోఛాన్సలర్ శశికిరణ్‌వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆసుపత్రిని చైర్మన్ చైతన్య రాజు, జనరల్ వార్డును శశికిరణ్‌వర్మ, ఫార్మసీని రవికిరణ్ వర్మ, కన్సల్టేషన్ గదులను డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పిఎంఎంఎస్.శర్మ, ప్రత్యేక గదులను డైరెక్టర్ టివి.ప్రసాద్ ప్రారంభించారు. గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మీ శశి వర్మ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ పిఎంఎంఎస్.శర్మ, డాక్టర్ ఎంవిఎస్.బాబు, డాక్టర్ పిజి.రామానుజం, డాక్టర్ కె.వల్లిమాధవి, ఫార్మసీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రన్ డైరెక్టర్లు , డీన్లు తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న చైతన్యరాజు తదితరులు

హోం మంత్రి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలంలో హోం మంతి సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు తోపాటు నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలతో బిజీబిజీగా గడివారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రూ.12.80లక్షలతో నిర్మించిన ఆరు పడకల షెడ్డును ప్రారంభించారు అనంతరం స్థానిక జడ్‌పి హై స్కూల్లో చేయూత నాలుగో విడత కార్యక్రమంలో పాల్గొన్నారు. తూర్పు చోడవరం నుండి గుండె పల్లి వెళ్లే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గన్నమని సుబ్బారావు, బి.శ్రీరామారావు, పి.నాగేశ్వరరావు, కె.నాగవెంకట వరప్రసాద్, జె.శ్రీను, సర్పంచ్ పల్లి జ్యోతి, ఎంపిపి బంక జయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.



గదులను ప్రారంభిస్తున్న మంత్రి వనిత

ఉన్నగట్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం ఉనగట్లలో పలు అభివృద్ధి పనులను వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి, ఎంఎల్ఎ తలారి వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. 178 మంది మహిళలకు హక్కు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్ట వీరస్వామి, సర్పంచ్ మట్టా వెంకట్రావు, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లింకల దుర్గా మల్లేశ్వరరావు, చిక్కాల సర్పంచ్ కొయ్య మణి, సొసైటీ అధ్యక్షులు గూడపాటి శివ, ఎంపిడి ఎం.బుజ్జి. తహాశీల్దార్ ఎం.సావిత్రి పంచాయతీ కార్యదర్శి షేక్ అలీ, హెచ్‌ఎం ఎన్‌వి.రమణ తదితరులు పాల్గొన్నారు

మంత్రి వనిత వ్యాఖ్యలకు కెవిపిఎస్ ఖండన

ప్రజాశక్తి - పెరవలి

దేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వల్లే దళితులు, గిరిజనులు, మైనార్టీలు నిమ్న జాతుల ప్రజలు ఆత్మ గౌరవంతో తలెత్తుకొని జీవిస్తున్నారని, అంతేగాని ఇది జగన్మోహన్‌రెడ్డి పెట్టిన బిక్ష కాదని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు అన్నారు. కానూరు గ్రామంలో జరిగిన దళితుల ఆత్మీయ సభలో హోం మంత్రి తానేటి వనిత చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కులాలవారీగా విడదీసి, వాటికి ఆత్మీయ సమ్మేళనం అంటూ పేరు పెట్టి ఓట్లు అడగటం మోసం, దగా తప్ప మరొకటి కాదన్నారు. విజ్ఞత కోల్పోయి సంపన్న ఆధిపత్య కులాల పాలక వర్గాలు ముందు దళితుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి జగన్మోహన్‌రెడ్డి పేరు పెట్టుకున్నప్పుడు మీరు తలఎత్తుకున్నారా? దించుకున్నారా? అని ప్రశ్నించారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళిత, గిరిజనుల అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. నవరత్నాలతో దళితుల ఇంటా వెలుగులు నింపాయని మోసపూరిత ప్రసంగాలు చేయడం తగదన్నారు. దళిత యువకుని చంపి డోర్‌డెలివరీ చేసిన వైసిపి ఎంఎల్‌సిపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా ముఖ్యమంత్రి. మౌనం వహించడాన్ని దళితులు మర్చిపోలేదన్నారు.

185 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కామరాజుపేట సచివాలయంలో సోమవారం 185 మంది లబ్ధిదారులకు జగనన్న ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడారు. పేదవాడి ఇంటి కల నెరవేరేలా ముఖ్యమంత్రి జగన్ పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, మాజీ సర్పంచ్ జాజుల ప్రసాద్, శింబోతుల అచ్చి రాజు, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

పాల వెల్లువను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- గోకవరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పాల వెల్లువను పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని రంపఎర్రంపాలెంలో పాల వెల్లువ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల వెల్లువ కేంద్రం సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఇళ్ల పట్టాల పంపిణీ, వైఎస్ఆర్ నాలుగో విడత చేయూత చెక్కుల పంపిణీని నిర్వహించారు. హోం మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాజమండ్రి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్, ఎంపిపి కుప్పాల దుర్గారావు, వైసిపి మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, ఎంఎంసి చైర్మన్ గన్నమని జనార్ధనరావు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి నిరసనగా శాంతి ర్యాలీ


ప్రజాశక్తి -దేవరపల్లి

బాణ సంచా పేలుడో చనిపోయని పుష్ప మతికి నిరస నగా విద్యార్థులు సోమవారం శాంతిర్యాలీ, మానవహారం నిర్వ హించారు. మహాశివరాత్రి సంద ర్భంగా నిర్వహించిన ఊరేగింపులో బాణసంచా పేలడంతో యర్నగూడెం జడ్‌పి హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న పుష్ప అకారణంగా మృతి చెందింది. అర్థం లేని ఆచారాలతో ప్రాణాలతో చెలగాటాలు ఆడొద్దని, మూఢ నమ్మకాలను విడిచిపెడదాం తోటి వారి ప్రాణాలను కాపాడుదాం, బాణాసంచా కాల్చొద్దు, బాంబులతో ఆటలు వద్దు బతుకులకు సంకెళ్లు వేయొద్దు, మానవత్వం మించిన మతం లేదు అంటూ పలు రకాల ప్లకార్డులను ప్రదర్శించారు. హెచ్‌ఎం ఊబా చంద్రరావు మాట్లాడుతూ సమాజానికి పర్యావరణానికి చేటు కలిగించే బాణ సంచా సంస్కతిని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపూడి రవీంద్ర, ఉపాధ్యాయులు ఎం.సుధారాణి, సిహెచ్.స్వర్ణలత, జానకి సురేష్‌బాబు, పతంజలి, ప్రదీప్, రామారావు తదితరులు పాల్గొన్నారు



శాంతి ర్యాలీలో మాట్లాడుతున్న హెచ్‌ఎం తదితరులు


కార్టూ'నిజం'



మహిళా అభ్యున్నతే ధ్యేయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మహిళా అభ్యున్నతే ధ్యేయంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. నాలుగో విడత చేయూత చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. మండలంలోని బల్లిపాడులో గల డివివి.దానయ్య ఎస్టేట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, ఒక మున్సిపాలిటీలో నాలుగో విడతలో 10,893 మహిళా గ్రూపులకు రూ.20.63 కోట్లను అందించారన్నారు. తాళ్లపూడి మండలానికి నాలుగు విడతలగా రూ.81.25 కోట్లను పంపిణీ చేశారన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజా అవసరాలకు అనగుణంగా పలు కార్యక్రమాలను చేపడుతున్న ముఖ్యమంత్రిని మరోమారు గెలిపించాలన్నారు. వైసిపి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎపిఎం రోజ్ మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో ఎంఎల్ఎ తలారి

మహిళా పక్షపాతి జగన్: తోట

గోకవరం : మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. సోమవారం గోకవరం ఎంపిడిఒ కార్యాలయంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరో మారు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట రాంజీ, ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ, సొసైటీ చైర్మెన్ దాసరి చిన్నబాబు, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సుంకర వీరబాబు, సమ్మెట మోహన్, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వికలాంగులను మానవత్వంతో ఆదుకోవాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. సోమవరం ఎంపీ కార్యాలయ ప్రాంగణంలో వికలాంగులకు ఉపకరణాలు అందించారు. గత డిసెంబరులో అలింకో సంస్థ ద్వారా వికలాంగుల గుర్తింపు శిబిరానికి హాజరైన 601 మంది వికలాంగులకు రూ.1.27 కోట్ల విలువైన 900 ఉపకరణాలను ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు చేతుల మీదుగా అందజేశారు. వీటిలో 217 బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ వెహికల్స్, 78 ట్రై సైకిల్స్, చెవిటి మిషన్లు, కృత్రిమ అవయవాలు ఉన్నాయి. ఎంపీ మాట్లాడుతూ బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ వెహికల్ ఒక్కొక్కటీ రూ.50 వేలు అని, మొత్తం 217 మందికి అందజేశామన్నారు. వీటికి ఎంపీ నిధులు రూ.30 లక్షలు కేటాయిస్తే, మిగిలిన సొమ్ము కేంద్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు. అనంతరం బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ వెహికల్స్ అందుకున్న లబ్ధిదారులు ఎంపీకి కతజ్ఞతలు తెలియజేస్తూ నగరంలోని ర్యాలీ నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీలోని పరదేసమ్మ పేటకు చెందిన రాయుడు మహాలక్ష్మి (67) విద్యుత్ షాక్ తో మరణించినట్లు కోరంగి పోలీసులు తెలిపారు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ వల్ల ఈ ప్రమాదం సంభవించిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరంగి ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని చెల్లూరు యర్రమట్టిపురంలో రేకుల షెడ్‌లో అక్రమంగా నిల్వకు చేసిన పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు మంగళవారం దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్‌పి కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి తెలిపారు. చెల్లూరు, పాశర్లపూడిలో కోట సత్యం రేషన్ కార్డుదారుల నుంచి కిలో రూ.14కు కొనుగోలు చేసి మొక్క జొన్న విత్తనాలతో కలిపి కోళ్ల ఫారాలకు విక్రయిస్తున్నారు. నిల్వ చేసిన సుమారు రూ.53,092 విలువైన 1,035 కేజీల పిడిఎస్ బియ్యం, ఎలక్ట్రానిక్ కాటాను సీజ్ చేశారు. 6 ఏ కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, రాయవరం సిఎస్ డిటి అలిషా, జీవానందం, లోవరాజు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం ప్రతినిధులు

మత్స్యకారులను మభ్యపెడుతున్న ఒఎన్‌జిసి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులను ఒఎన్‌జిసి, ప్రభుత్వ అధికారులు మభ్యపెడుతున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం అఖిలపక్షం నాయకులు కలెక్టర్‌తోపాటు, ఒఎన్‌జిసి అధికారులకు మత్స్య కారుల సమస్యపై వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు దువ్వా శేషబాబ్జి, పప్పు దుర్గారమేష్, ఆకుల ప్రవీణ్, మల్లాడి రాజు, తాటిపాక మధు, రంబాల సతీష్, పిట్టా వరప్రసాద్, నరాల శివ, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, శేరు చిన్న, మల్లిపూడి వీరు మాట్లాడుతూ కలెక్టర్ కృతికా శుక్లా వ్యాఖ్యలకు ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలకు పొంతన లేదన్నారు. జనవరి 4న సర్క్యులర్ వచ్చినా ఎందుకు మత్స్యకారులకు కార్యకలాపాల వివరాలు గురించి తెలియజేయలేదంటూ ప్రశ్నించారు. ఒఎన్‌జిసి సముద్రతీర ప్రాంతంలో ఏ కార్యకలాపాలు చేపడుతుందనేది చెప్పకపోవడం దారుణమన్నారు. నష్ట పరిహారాన్ని ఇప్పిస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్న ఎంఎల్‌ఎ ద్వారంపూడి నేడు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఇప్పటికైనా మత్స్యకారులను గుర్తించి, వారి ఆందోళనలను పరిగణలోకి తీసుకుని పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపిపి

మండలంలోని పలు గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి నిధులు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. సోమవారం స్థానిక ప్రజా సంఘాల భవనానికి వెళ్లే వీధిలో రూ.4 లక్షలతోనూ, జల్లా వారిపేటలో రూ .4 లక్షలతోనూ, పటవల ఎస్‌సి పేటలో రూ.6 లక్షలతోనూ నిర్మించే సిసి రోడ్లకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అత్తిలి బాబురావు, టేకుమూడి ఈశ్వరరావు, వళ్ల రాజుబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ రాయుడు సునీత, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినిదేవి, ఎంపిటిసి నందికోళ్ళ శ్రీదేవి దంపతులను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి చలపతి, సుంకర రామచంద్రరావు, సుందరపల్లి సత్యనారాయణ, డి. మంగాదేవి, అదృష్టదీపుడు, ఎం. తనుకురాజు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం-పోతవరం రోడ్డు నిర్మాణానికి మంత్రి తానేటి వనిత సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షల జడ్‌పి నిధులు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రూ.1.49 కోట్లతో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గన్నమని జనార్ధనరావు, వైసిపి మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, ఆచంట అనసూయ, సురేష్, వైసిపి నాయకులు నరహరిశెట్టి రాజేంద్రబాబు కార్యకర్తలు పాల్గొన్నారు

బత్తుల కుటుంబానికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

మండలంలో వీరవరం సర్పంచ్ బత్తుల జయంతి రాము బంధువు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు బత్తుల సుబ్బారావు మనవడు బ్రహ్మానాయుడు మృతి పట్ల బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు విచారం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం బత్తుల కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బ్రాహ్మానాయుడు తండ్రి రాజును ఓదార్చారు. ఆయన వెంట వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరజాల బాబు, తాడాల చక్రవర్తి, వేమగిరి, మురమండ, కడియపులంక సొసైటీల చైర్మన్లు వెలుగుబంటి అచ్యుతరామ్, తిరుమలశెట్టి శ్రీనివాసు, ఈదర దీన్‌దయాల్, దొంతంశెట్టి వీరభద్రయ్య, ఈలి గోపాలం, సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

బోధన సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో బ్రాహ్మణగూడెం మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు పలకలు,బలపాలు, పెన్సిళ్లు, నోటు పుస్తకాలు అందించారు. అలాగే చార్టుల బొమ్మలు వంటి బోధనా సామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రవాస భారతీయులు గొన్నాబత్తుల నందకిషోర్, భాగ్యలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో వీటిని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ల రాంబాబు, గొన్నాబత్తుల రామారావు,పొన్నా సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎంలు బాలాగోపాల్, టి.విజయ కుమార్ పాల్గొన్నారు.



ర్యాంక్ పత్రాన్ని, బహుమతిని అందుకుంటున్న రాజ్‌కుమార్

అబాకస్‌లో రాజ్‌కుమార్‌కు 3వ ర్యాంకు

ప్రజాశక్తి -గోకవరం

ఇటీవల విజయవాడ కానూరులో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ కాంపిటీషన్ మ్యాథమెటిక్స్ పోటీల్లో గోకవరం మండలంలోని ఎస్ఎంఆర్, విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి తైలం విజయ రాజ్‌కుమార్ 3వ ర్యాంక్ సాధించాడని విద్యాసంస్థల కరస్పాండెంట్ సారెపల్లి రామదుర్గాప్రసాద్ సోమవారం తెలిపారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు తరగతి సిలబస్‌తో పాటూ కాంపిటేటివ్ పోటీలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. గతంలోనూ అబాకాస్ పోటీల్లో తమ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి రాజ్‌కుమార్‌ను, తల్లిదండ్రులను అభినందించారు.



చాగల్లులో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వూరు రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చాగల్లు, ఉన్నగట్ల, కలవలపల్లి, చిక్కాల తదితర గ్రామంలో సాయుధ బలగాలతో కలిసి పోలీసు అధికారులు సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. దానికి పోలీసు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

చేయూత చెక్కుల అందజేత

ప్రజాశక్తి - పెరవలి

పెరవలిలో సోమవారం వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీని ఎంపిపి కె.సీతారాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు నాలుగో విడత చేయూత కింద మండలంలో 2,927 మంది లబ్ధిదారులకు రూ.5.48 కోట్లను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోలు సీతమ్మ, మండల సమైక్య అధ్యక్షురాలు ఎ.స్వరూపరాణి, ఎంపిడిఒ కె.హిమమహేశ్వరి, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో జవాబుదారీతనం అవసరం : జెసి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్



ఎన్నికల విధుల్లో బాధ్యతలు నిర్వహించే అధికారులు జవాబుదారీతనం కలిగి ఉండాలని రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలింగ్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్స్, ఒపిఒ, ఫొటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లా 51- రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ బాధ్యతలను నిర్వహించాల్సిన అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించడం చాలా అవసరమన్నారు. పోలింగ్ అధికారులకు, మైక్రో అబ్సర్వర్స్, ఇతర పోలింగ్ అధికారులు , ఫొటోగ్రాఫర్ లకు వీడియో గ్రాఫర్ లకు ఎన్నికల కవరేజ్ అంశములు పోస్టల్ బ్యాలెట్‌పై పూర్తి అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్ నందు రూరల్ నియోజక వర్గ రాజకీయ పార్టీల, మీడియా ప్రతినిధులతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తేజ్‌భరత్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం డిప్యూటీ కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారి ఐ.సాయిబాబా, కడియం తహశీల్దార్ వి.రమాదేవి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం 'వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ'

ప్రజాశకిత - రాజమహేంద్రవరం

పేదలకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వరమని ఎంపీ భరత్‌రామ్ అన్నారు. 28వ వార్డులో బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్త్ కార్డుతో దేశ వ్యాప్తంగా గుర్తించిన ఆసుపత్రుల్లో రూ.25 లక్షలు వరకూ వైద్య సేవలు ఉచితంగా పొందొచ్చన్నారు. నగరంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీను, స్వరూప్, బిల్డర్ చిన్న సంయుక్త ఆధ్వర్యంలో పలువురు టిడిపి, జనసేన నుంచి పలువురు వైసిపిలో చేరారు. ఎంపీ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రూరల్ నియోజకవర్గంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం ఎనిమిది డివిజన్లలో రూ.4.88కోట్లతో చేపట్టిన రహదారులు, డ్రెయినేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.10 కోట్లతో వివిధ పనులు చేపట్టామన్నారు. అమృత్ పథకం ద్వారా మరో రూ.18 కోట్లతో డ్రెయినేజీ, తాగునీటి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పాండురంగారావు, స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నయ్యదొరకు వైసిపి ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ చాంబర్ మాజీ అధ్యక్షులు, భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొరను వైసిపిలోకి రావాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆహ్వానించారు. సోమవారం దొరబాబును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నయ్యదొరను పార్టీలోకి రావాలని ఆహ్వానించగా ఆయన సుముఖత వ్యక్తం చేశారు.

15న సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో మార్చి 15న వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ డే సందర్భంగా ఆశ్ర సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఆసరా నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ లాజరస్ తెలిపారు. సోమవారం దేవరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లాజరస్ మాట్లాడారు. దేవరపల్లిలో డైమండ్ కాలనీ గ్రౌండ్లో సదస్సు నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్యఅతిథిగా హో మంత్రి తానేటి వనిత హాజరవుతున్నారని తెలిపారు. అలాగే సుప్రీంకోర్టు అడ్వకేట్ ఆసరా ఫౌండర్ హబీబ్ సుల్తాన్ అలీ డాక్టర్ రతన్‌రాజు తదితరులు హాజరవుతారని తెలిపారు.



వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ కోలమూరు, రాయుడుపాకలు పంచాయతీల్లో రూ.1.85 కోట్లతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్లను, పైపులైన్లను, కొళాయిలను మంత్రి వేణుగోపాలకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 55వేల మంది వైద్య సిబ్బందిని ప్రభుత్వ నియమించిందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అలాగే వెంకటనగరం పంచాయతీలో ఎస్‌సి రైతులు 110 మందికి ఒక్కొక్కరికి 79 సెంట్లు చొప్పున సుమారు 87 ఎకరాలు 5 ఏళ్ల లీజులు సంబంధించిన పత్రాలను అందించారు. తొర్రేడులో అసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులకు శాశ్వత హక్కు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రమ్య, స్థానిక నాయకులు మోతా రమేష్, గుమ్మడి వీర్రాజు, కొల్లపు శ్రీను, పంచాయతీ కార్యదర్శి చెరుకూరి రాణి, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామ డోర్ నెం. 1-67 రు కాపురస్తులు కాశీచయనుల సూర్యనారాయణ గారి కుమారుడు వెంకటేశ్వర్లు, వయస్సు 70 సంవత్సరములు అనువారికి ది. 27-02-2003 సంవత్సరం తేదీన శ్రీ ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో దస్తావేజు నెం. 81/2003 గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు ది. 08-03-2024 సం॥ తేదీన ఆలమూరు గ్రామములో గల అడ్వకేట్ గారు వద్దకు వెళ్లి వారి యొక్క సలహా మేరకు సదరు దస్తావేజు జిరాక్స్ తీసుకొను నిమిత్తం ఆలమూరు మెయిన్‌రోడ్‌కు వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు మార్గ మధ్యములో పడిపోయినవి. అవి దొరికినచో ఈక్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

కాశీచయనుల వెంకటేశ్వర్లు
S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 1-67,
ఆత్రేయపురం గ్రామం మరియు మండలం
సెల్: 9533997999

In the Court of the 4th Addl. Junior Civil Judge, Rajamahendravaram
O.S. No. 729 of 2023

Between:
Rokkam Parvathi ...*Plaintiff*
AND
Geddam Raja Reddy ...*Defendant*

Defendant:
Geddam Raja Reddy, S/o. Malla Reddy, Hindu, aged about 62 years, Business, D.No. 36-13-2/3, Adireddy vari Veedhi, Near: Velamala Ramalayam, Innispeta, Rajamahendravaram.

Whereas the above named plaintiff filed the above suit recovery of amount from the defendant under foot of a promissory note. The above case is stands posted to **26-03-2024 for your appearance at 10.30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR
Advocate, H.No.78-10-10
Syamala Nagar,
Rajahmundry

In the Court of the IVth Junior Civil Judge, Rajahmundry
O.S. No. 97 of 2019

Between:
State Bank of India, Korukonda Branch, Represented by its Branch Manager, Korukonda, East Godavari District.
...*Plaintiff* (వాది)
AND
Badireddy Srinivas Kumar, S/o. Narasimha murthy, Hindu, aged 49 years, D.No. 2-94A, Korukonda, Korukonda Mandal, East Godavari District.
...*Defendant* (ప్రతివాది)

Order 5, Rule 20 Notice

పై నంబరు దావాలో పై శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం పై ప్రతివాది అయిన నీవు ఎన్నిసార్లు పై వాది వారు పంపిన సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము నీవు ది. **16-04-2024వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఇందు ఆక్షేపణలు ఉన్న ఎడల ఖద్దున స్వయముగా గాని, వకీలు ద్వారా గాని తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో నీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(By Court Order)
VAJRAPU KOTESWARA RAO
రాజమండ్రి Advocate, Rajahmundry
ది.9-3-2024 Cell: 9848188059

గ్రామపంచాయతీ కార్యాలయము, వాకలపూడి

టెండరు నోటీసు

రి.క. నెం. 03/2024 తేది. 06-03-2024

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామపంచాయతీకి సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరం (ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు)లో గ్రామపంచాయతీ నిధులతో పనిచేయుటకు ఈ దిగువ ఉదహరించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది సేవలకు మరియు గ్రామపంచాయతీకి అవసరమైన సామానులు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది. 20-03-2024వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12.00 గంటల వరకూ తీసుకొనబడి అదేరోజు అనగా ది. 20-03-2024వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లకు గాను చెల్లించలసిన ధరావత్తు పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, వాకలపూడి వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డి./ ఎమ్.ఆర్. ద్వారా గాని చెల్లించి రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది. 19-03-2024వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు రేటు, టెండరు షరతులు మరియు ఇతర విషయములు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల యందు వచ్చి తెలుసుకొనవలెను. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమములో బిల్లులు చెల్లించబడును. మరియు ఎటువంటి కారణములు చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	ఐటమ్ వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 59 మంది స్వీపర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
2.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 8 మంది డ్రయిన్ క్లీనర్స్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
3.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 4గురు శానిటరీ మేస్త్రీలు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
4.	2024-2025 సం॥నకు ప్రజారోగ్య శానిటేషన్ పని నిమిత్తం ఇద్దరు (2) ట్రాక్టర్ డ్రైవర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
5.	2024-2025 సం॥నకు గ్రామపంచాయతీ ఏరియాలో ఇంటి పన్నులు వసూలుకు ఇద్దరు (2) కలక్షన్ అసిస్టెంట్ సేవలు మనిషి ఒక్కింటికి	రూ.100.00
6.	2024-2025 సం॥నకు ఒక(1) కంప్యూటర్ ఆపరేటరు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
7.	2024-2025 సం॥నకు ఒక(1) నైట్ వాచ్‌మెన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
8.	2024-2025 సం॥నకు నలుగురు(4) పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ ఆపరేటర్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
9.	2024-2025 సం॥నకు వీధి విద్యుత్ దీపాలు రిపేర్లుకు ఇద్దరు (2) ఎలక్ట్రీషియన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
10.	2024-2025 సం॥నకు స్టేషనరీ సామాన్లు బుక్స్ & ఫారమ్ సప్లై చేయుటకు	రూ.500.00
11.	2024-2025 సం॥నకు రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై చేయుటకు	రూ.500.00
12.	2024-2025 సం॥నకు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, దోమలమందు, ఇతర కలరా మందులు సప్లై చేయుటకు	రూ.500.00
13.	2024-2025 సం॥నకు ఎలక్ట్రికల్ విడిభాగాలు, ఎల్.ఇ.డి. లైట్లు, ఫిటింగ్, వగైరాలు సప్లై చేయుటకు	రూ.500.00
14.	2024-2025 సం॥నకు పారిశుద్ధ్య పనిముట్లు, రిక్షాలు, ట్రాక్టర్లకు అవసరమగు విడిభాగాలు సప్లై చేయుటకు	రూ.500.00

నోటు: సదరు టెండర్లు రద్దుచేయుటకు మరియు ఆమోదించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలిగియుండును. అవసరమైనచో సహేతుకమైన కారణంతో సదరు టెండర్లు తిరస్కరించబడును మరియు వాయిదా వేయబడును. సదరు టెండర్లు పంచాయతీ తీర్మానమునకు లోబడి ఆమోదించబడును.

సం/- **పి.పాండురంగారావు,** పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం

ముమ్మిడివరం నగర పంచాయతి

ఆర్ఓసి నెం. 692/2023/ఇ1 ది.11-03-2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయతి, ఇంజనీరింగు విభాగమునకు సబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులతో 7 అభివృద్ధి పనులకు రూ. 26.95 లక్షలు, జిజిఎంపి ప్రత్యేక నిధులతో 13 అభివృద్ధి పనులకు రూ. 43.88 లక్షలు, ప్రత్యేక నిధులతో 1 పనికి రూ. 14.50 లక్షలు వెరశి రూ. 85.33 లక్షల అంచనాలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండర్లు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేది : 12-03-2024 ఉదయం గం॥ 11.00ల నుండి
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేది : 19-03-2024 సాయంత్రం గం॥ 4.00ల వరకు
బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేది : 19-03-2024 సాయంత్రం గం॥ 5.00ల వరకు

మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజనీరింగు విభాగము నందు సంప్రదించగలరు.

సం/- **కమిషనరు**
ముమ్మిడివరం నగర పంచాయతి

ది కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం. 3423
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా (08813) 297680, 232280

మహాజన సభ సమావేశము నోటీసు

బ్యాంకు యొక్క మహాజన సభ ది. 27-3-2024వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు బ్యాంకు ఆవరణలో ఈక్రింది విషయములు చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున బ్యాంకు 'ఎ' తరగతి సభ్యులందరూ ఈ మహాజన సభకు హాజరు కావలసిందిగా కోరడమైనది.

చర్చనీయాంశములు

1. 01-4-2023వ తేదీ నుండి ది. 29-2-2024తేదీ వరకు జరిగిన బ్యాంకు జమా ఖర్చులు పరిశీలించి ఆమోదించుట గురించి.
2. 2024-2025 సం॥నకు స్టాట్యుటరీ ఆడిటర్ మరియు కాంకరెంట్ ఆడిటర్‌లను నియమించుట గురించి.
3. రిజర్వ్ బ్యాంకు వారి నిబంధనల ప్రకారము SLR నందు చేసిన పెట్టుబడులపై మేనేజ్‌మెంట్ కమిటీ చర్యలను రేటిఫికేషన్ చేయుట గురించి.
4. బ్యాంకు పాలకవర్గము వారిచే ది. 01-04-2023వ తేదీ నుండి 29-02-2024 తేదీ వరకు బ్యాంకు నందు సభ్యులుగా చేర్చుకొనబడిన చర్యను, షేరు ధనం వాపసు ఇచ్చిన చర్యను షేర్ ట్రాన్స్‌ఫర్ అనుమతించిన చర్యను మరియు సభ్యులకు అదనపు షేర్లు కేటాయించిన చర్యను ఆమోదించుట గురించి.
5. 29-02-2024వ తేదీ నాటికి సభ్యులకు మంజూరు చేసిన వివిధ అప్పులను రేటుపై చేయుట గురించి.
6. 29-02-2024 నాటికి నిలిచియున్న వాయిదా మీరిన బాకీదారుల జాబితాను పరిశీలించుట గురించి.
7. బ్యాంకు నందు శీతలీకరణకు తగు చర్యలు చేపట్టు విషయము చర్చించుట గురించి.
8. 2024-2025 సం॥ బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
9. బ్యాంక్‌కు నూతన బ్రాంచ్‌లను ఏర్పాటు చేసుకొనుట గురించి.
10. దాసి ఆనందరావు, S/o. (లేటు) దేవదానం, కొవ్వూరు వారి ఆస్తిని బ్యాంక్‌కు Setoff అయిన విషయము మరియు దానిపై RBI వారి నిబంధనలు మరియు దాసి ఆనందరావు పెట్టుకున్న దరఖాస్తును గురించి మరియు DCO గారి ఉత్తర్వును మొదలగు వాటిని పరిశీలించి తగు నిర్ణయము తీసుకొనుట గురించి.
11. ఛైర్మన్ గారిచే ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

పాలకవర్గము వారి అనుమతితో...

కొవ్వూరు
ది.05-03-2024

మద్దిపట్ల శివరామకృష్ణ, *M.Com.,*
ఛైర్మన్

ఎ.విజయ భాస్కరరావు
సెక్రటరీ

గ్రామపంచాయతి కార్యాలయము, తిమ్మాపురం

టెండరు నోటీసు

రిక.నెం. 08/2024 తేది: 11-03-2024

కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతికి సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో గ్రామపంచాయతి నిధులతో ఈ దిగువ ఉదహరించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది సేవలకు మరియు గ్రామపంచాయతికి అవసరమైన సామానులు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు, ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది. 19-03-2024 మంగళవారం మధ్యాహ్నం 12-00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు అనగా ది. 19-03-2024 మధ్యాహ్నం 2-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లకు గాను తీయించవలసిన ధరావత్తు పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి తిమ్మాపురం వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డి.లు/ M.R ద్వారా గాని చెల్లించి రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది. 18-03-2024వ తేది సాయంత్రం 5-00 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు రేటు, టెండరు షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవలెను. గ్రామపంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును. మరియు ఎట్టి కారణము చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని పంచాయతి కార్యదర్శికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	ఆర్థిక సంవత్సరము	వివరములు	చెల్లించవలసిన టెండరు ధరావత్తు డి.డి. రూపంలో (ఒక్కింటికి)
1	01-04-2024 నుండి 31-03-2025 వరకు	శానిటరీ మేస్త్రీ (2)	100
2	01-04-2024 నుండి 31-03-2025 వరకు	PWS ఆపరేటర్ (2)	100
3	01-04-2024 నుండి 31-03-2025 వరకు	లైబ్రరి అటెండర్లు (1)	100
4	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కంప్యూటర్ ఆపరేటర్ సేవలు (1)	100
5	01-04-2024 నుండి 31-03-2025 వరకు	బిల్లు కలెక్టర్ సేవలు (1)	100
6	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కార్యాలయపు సేవలు (2)	100
7	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుద్ధ్య పని స్వీపర్లు సేవలు (30)	100
8	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎవెన్యూ వాచర్ సేవలు (1)	100
9	01-04-2024 నుండి 31-03-2025 వరకు	శ్మశాన వాటికలో వ్యక్తి సేవలు (1)	100
10	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రీషియన్ సేవలు (1)	100
11	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ట్రాక్టర్ డ్రైవర్ సేవలు (2)	100
12	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లయ్	500
13	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుద్ధ్య పనిముట్ల సప్లయ్	500
14	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పబ్లిక్ హెల్త్ కలరా మందులు (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, దోమల మందులు వగైరా)	500
15	01-04-2024 నుండి 31-03-2025 వరకు	స్టేషనరీ, బుక్స్ అండ్ ఫారములు సప్లయ్ కొరకు	500
16	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రికల్ సామానులు, LED లైట్లు విడిభాగములు, LED లైట్లు ఫిట్టింగులు సప్లయ్	500
17	01-04-2024 నుండి 31-03-2025 వరకు	వీధి విద్యుత్ దీపములకు ఉన్న LED లైట్లకు టైమర్లు సప్లయ్ చేయుటకు, టైమర్లు అమర్చుటకు	500

సం/- **పంచాయతి కార్యదర్శి (FAC)**
గ్రామపంచాయతి, తిమ్మాపురం
కాకినాడ రూరల్ మండలం